6వ తేదీ నుంచి సమ్మేటివ్-2 పరీక్షలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఈ విద్యా సంవత్సరం సమ్మేటివ్-2 పరీక్షలు 6వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్నాయని డిఇఒ కె.వాసుదేవరావు తెలిపారు. జిల్లా పరీక్షల నిర్వహణ సంస్థ (డిసిఇబి) నుండి ప్రశ్న పత్రాల బండిల్స్ ఎస్‌ఐటిలో స్టాక్ పాయింట్‌కు చేరాయని, వాటిని సబ్జెక్టుల వారీగా, తేదీల వారీగా ట్రంక్ బాక్స్‌లో పెట్టి, స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచినట్లు తెలిపారు. ప్రశ్న పత్రాలను పరీక్ష రోజు గంట ముందు ప్రధానోపాధ్యాయులకు అందచేస్తామన్నారు. ఈ పరీక్షలు సిబిఎ విధానంలో జరుగుతాయని, విద్యార్థులు ఒఎంఆర్ షీట్లో జవాబులు నమోదు చేయవలసి ఉంటుందన్నారు. పరీక్ష విధి విధానాలు, టైమ్ టేబుల్ ప్రధానోపాధ్యాయులకు అందజేసినట్లు తెలిపారు.

ఓటరు చేతిలో పాశుపతాస్త్రం సీ-విజిల్

- 15 రోజుల్లో 27 మాత్రమే ఫిర్యాదులు
- ఫిర్యాదు చేసిన ఐదు నిమిషాల్లోనే స్పందన
- 100 నిమిషాల్లోనే చర్యలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో సీ విజిల్‌కు గడిచిన 15 రోజుల్లో 27 ఫిర్యాదులు మాత్రమే వచ్చాయి. దీనిపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఎన్నికల్లో అక్రమాలను అడ్డుకట్ట వేసేందుకు సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ నూతనంగా ఈ యాప్‌ను అమల్లోకి తెచ్చింది. ఇప్పటి వరకు సివిజిల్ యాప్ ద్వారా వచ్చిన వాటిలో 18 ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నారు, ఐదు ఫిర్యాదులను ఉపసంహరించుకోగా నాలుగు పరిశీలనలో ఉన్నాయి. ఎస్ కోర్ బందాలు ద్వారా ఇప్పటి వరకు 13 మంది నుంచి రూ.23.44 లక్షలు సీజ్ చేసి, తగిన ఆధారాల మేరకు రూ.21.44 విడుదల చేశారు. అందులో భాగంగా నియోజక వర్గాల వారీగా నిడదవోలు రూ.12.88 లక్షలు, రాజమండ్రి అర్బన్ రు.2.65 లక్షలు, గోపాలపురం రూ.4 లక్షలు, అనపర్తి రూ.1.06 లక్షలు, రాజమండ్రి రూరల్ రూ. ఒక లక్ష, రాజానగరం రూ.1.85 లక్షలు సీజ్ చేయగా తగిన ఆధారాలు చూపిన తరువాత 11 మందికి సంబంధించిన రు.23,43,550 నగదును తిరిగి అందించారు.

అక్రమాలపై నిఘా నేత్రం సి విజిల్

తాజా ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా మారాయి. అక్రమాలకు, నిబంధనల ఉల్లంఘనలకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎలాగైనా గెలవాలని దురుద్దేశంతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని రెచ్చిపోయే అవకాశాలూ లేకపోలేదు. ఎన్నికల నిబంధనలను సైతం తుంగలో తొక్కేవాళ్లూ లేకపోలేదు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సీ విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది.

సీ విజిల్ అంటే ఏమిటి?

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుంచి ఈ సి-విజిల్ యాప్ అందుబాటులోకి వచ్చింది. వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు సైతం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వాటిని సాక్ష్యాలతో సహా ఇందులో పొందుపరచవచ్చు. ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డు చేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి.

ఐదు నిమిషాల్లోనే రంగంలోకి

ఫిర్యాదు చేసిన ఐదు నిమిషాల్లో ఎన్నికల అధికారులు రంగంలోకి దిగుతారు. వారు 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేసుకుంటారు. విచారించి 30 నిమిషాల్లో వివరాలు సేకరిస్తారు. అనంతరం ఎన్నికల అధికారికి నివేదిస్తారు. ఆయన దానిపై 50 నిమిషాల్లో చర్యలు తీసుకుంటారు. ఇలా 100 నిమిషాల్లో సీ విజిల్ యాప్‌లో వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటారు. ఫిర్యాదు స్టేటస్ కూడా తెలుసుకునే వెసులుబాటు ఉంది. దీన్ని ప్రజలు ఎవరైనా వినియోగించుకోవచ్చు. పార్టీలకతీతంగా ఎవరు అవినీతికి పాల్పడినా ఫిర్యాదు చేయవచ్చు.

రిజిస్ట్రేషన్ చేసుకోవడమెలా?

ముందుగా సెల్‌ఫోన్‌లోని గూగుల్ ప్లే స్టోర్‌లో కేంద్ర ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. సెల్‌ఫోన్ నంబరు ద్వారా దానిలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఓటీపీ వస్తుంది. దీనిని ఎంటర్ చేసుకుంటే సీ విజిల్ యాప్ సిద్ధమైనట్లే.

ఎలాంటి ఫిర్యాదులు చేయొచ్చు?

ఎన్నికల ప్రవర్తన నియమావళికి భిన్నంగా ఉన్న దేనిపైన అయినా ఫిర్యాదు చేయవచ్చు. డబ్బు పంపకాలు, ఉచితాలు, బహుమతుల అందజేత, రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం, మద్యం, మత్తు పదార్థాల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేయడం, ఎన్నికల రోజు ఓటర్లను వాహనాల్లో తరలించడం, ఇలాంటి ఉల్లంఘనలను ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రికార్డు చేసి అప్‌లోడ్ చేయాలి. ఎక్కడైనా ఎన్నికల ఉల్లంఘనలు కనిపిస్తే ఎవరైనా సీ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

ఎలా ఫిర్యాదు చేయాలి..

యాప్ తెరవగానే స్క్రీన్‌పై ఫొటో, వీడియో, ఆడియో అనే మూడు ఆప్షన్లు ఉంటాయి. ఫొటో ద్వారా ఫిర్యాదు చేయాలనుకుంటే ఫొటో ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. అందులో మీ లొకేషన్ నమోదవుతుంది. ఉల్లంఘనకు సంబంధించిన ఫొటోను అప్‌లోడ్ చేయాలి. ఏ రాష్ట్రం, ఏ నియోజకవర్గం, తదితర వివరాలను నమోదు చేయాలి. సదరు ఉల్లంఘనను క్లుప్తంగా వివరించాలి. ఎన్నికల సంఘానికి చేరుతుంది. యాప్‌లో వివరాలు పొందుపరచగానే జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి విషయంపై విచారణ జరుగుతుంది. విజిల్ యాప్‌లో చేసిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటారు. ఇక్కడ ఫిర్యాదు స్టేటస్ కూడా తెలుసుకునే వెసులుబాటు ఉంది.



సంపద పెంచి సంక్షేమం అందిస్తా

కొవ్వూరులో టిడిపి అధినేత చంద్రబాబు

కొవ్వూరులో చంద్రబాబు అభివాదం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

సంపద పెంచి సంక్షేమాన్ని అమలు చేస్తానని టిడిపి అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. గురువారం కొవ్వూరులో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. విభజన సమయంలో తెలంగాణ కంటే ఎపి తలసరి ఆదాయం 35 శాతం తక్కువగా ఉందని, ఆదాయం సృష్టించి ఆ వ్యత్యాసాన్ని 27 శాతానికి తగ్గించానని చెప్పారు. వైఎస్.జగన్ అధికారంలోకి వచ్చాక ఈ వ్యత్యాసం తిరిగి 42 శాతానికి పెంచాడన్నారు. జగన్ మరోసారి వస్తే.. రాష్ట్రంలో ఉపాధి దొరక్క ప్రజలంతా పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సి వస్తుందని, జగన్‌ను గద్దె దించితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. మాటలతో సంపద రాదు. అభివద్ధి చేస్తేనే సంపద వస్తుందన్నారు. అప్పులు చేసి సంక్షేమం చేయడం అభివద్ధి కాదన్నారు. జాబు కావాలంటే బాబు రావాలనేది తన బ్రాండ్ అని, గంజాయి రావాలంటే జగన్ రావాలనేదది వారి బ్రాండ్ అన్నారు. ఆడబిడ్డలకు మంచి చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని, ఆస్తిలో సమాన హక్కు కల్పించిన పార్టీ అని చెప్పారు. కొవ్వూరు ఎంఎల్ఎ హోమ్ మంత్రి ఇసుక దోపిడీకి పేదలు బలైపోయారన్నారు. తాళ్లపూడి నుండి విజ్జేశ్వరం వరకు డ్రెడ్జింగ్ ద్వారా ఇసుక తోడేశారన్నారు. కొవ్వూరు నియోజకవర్గం నుండి పోటీలో ఉన్న వెంకటేశ్వరరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలంతా ముందుకు వచ్చి రాష్ట్రాన్ని కాపాడుకుందామని, ప్రజలంతా తలచుకుంటే జగన్ లాంటి దుర్మార్గుల్ని తరిమికొట్టడం అసాధ్యమేమీ కాదన్నారు. తొలుత ఆయన కొవ్వూరులో ఆయన రోడ్ షో నిర్వహించారు. విజయవిహార్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పెండ్యాల అచ్చిబాబు, ఉమ్మడి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదిరి, కంఠమణి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఘనంగా జోసెఫ్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-దేవరపల్లి

మండలంలోని యర్నగూడెంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో కిడ్స్ గ్రాడ్యుయేషన్ డే గురువారం ఘనంగా నిర్వహించారు. యుకెజి పూర్తయిన 150 మంది చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను రెక్టర్ ఫాదర్ రేజీ ప్రదానం చేశారు. స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ సాజీ థామస్ మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసి ఉన్నతులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించేందుకు విద్యా సంస్థలు పేరెంట్స్ సమన్వయం ప్రధానమని చెప్పారు. ఇతరులకు సహాయ పడటంలోనే నిజమైన ఆనందం ఉన్నదని అటువంటి సుగుణం బాల్యదశ నుండే అలవర్చుకోవడం అభినందనీయమని జోసెఫ్ హైస్కూల్ కరస్పాండెంట్ థామస్ విద్యార్థులను అభినందించారు. స్కూలు విద్యార్థులు మండలంలోని కృష్ణంపాలెం అంబేద్కర్ వృద్ధాశ్రమానికి తమ ప్యాకెట్ మనీలో నుంచి సేకరించిన రూ.54 వేలను వృద్ధాశ్రమ నిర్వాహకురాలు గుదే శ్యామలాదేవికు థామస్ అందించారు. హెడ్ మిస్ట్రెస్ రెవరెండ్ సిస్టర్ ఎల్సి, సప్త, ధూళిపూడి రవీంద్ర పాల్గొన్నారు.

పట్టా అందిస్తున్న ఫాదర్ రెజీ

గిట్టుబాటు ధర ఇప్పించాలని వినతి

ప్రజాశక్తి- గోకవరం

వరి పంట అధిక శాతం వేశామని, తమకు గిట్టుబాటు ధర ఇప్పించాలని పలువురు రైతులు తహశీల్దార్‌కి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మండలంలోని ఎక్కువ శాతం ఆర్ఎన్ఆర్ ధాన్యం పంట వేశామని చెప్పారు. పంట ప్రారంభంలో రూ.2000 రేటు ఉండేదని ఇప్పుడు ఒక్కసారిగా 1500కి రేటు దించేశారని తెలిపారు. మిల్లర్లు అందరూ ఏకమై గిట్టుబాటు ధర దించేశారని మార్కెట్లో 26 కేజీల బియ్యం ప్యాకెట్ రూ.16,50కు అమ్ముతున్నారని తెలిపారు. ప్రస్తుతం 75 కేజీల ధాన్యం 1500 రూపాయలకు కొంటున్నారన్నారు. తక్కువ దిగుబడి గల సన్న ధాన్యం ఈ రేటుకు తగ్గించు కొంటె పంట పండించిన రైతులు అప్పులు పాలవుతారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి గిట్టుబాటు ధర ఇప్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతుల పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న రైతులు

ఎన్నికల సిబ్బంది రాండమనైజేషన్ పూర్తి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధుల్లో బాధ్యతలు చేపట్టే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల తొలి రాండమనైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, మే 13న సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారుల, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర అనుబంధ సిబ్బందిని పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏప్రియల్ 15న ఆయా నియోజక వర్గాల స్థాయిలో ఎన్నికల విధుల్లో బాధ్యతలు నిర్వహించే ఉద్యోగులను తొలి శిక్షణా తరగతులు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. శిక్షణ కార్యక్రమం హాజరయ్యే సిబ్బందిని రాండమనైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. నియామక ఉత్తర్వులకు అనుగుణంగా ఎన్నికల విధులకు హాజరు కాకపోతే తీవ్రంగా పరిగణిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. సంభందిత నియోజకవర్గంలో పోలింగ్ జరిగే వారం రోజుల ముందు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలించనున్నట్లు తెలిపారు. ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసి, అక్కడే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి ఎన్.తేజ్ భరత్, డిఆర్ఒ జి.నరసింహులుః పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీల

9 హామీలతో కాంగ్రెస్ పార్టీ పోటీ: గిడుగు

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

తొమ్మిది గ్యారంటీల హామీతో కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి, ఎపి మాజీ పిసిపి చీఫ్ గిడుగు రుద్రరాజు అన్నారు. కొవ్వూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చారిత్రక రాజమహేంద్రవరం నుంచి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు.. ఇక, చంద్రబాబు, వైఎస్ జగన్ వాళ్ల స్వార్థం కోసం రాష్ట్రానికి అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన హామీలు అమలు కావాలంటే ఎపిలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. మళ్లీ నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే దేశం తీవ్రంగానష్టపోతుందని హెచ్చరించారు. రాహుల్ ప్రధాని అయిన వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదాపై మొదటి సంతకం చేస్తారని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణలో వచ్చిన మార్పే ఆంధ్రప్రదేశ్లోనూ వస్తుందన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తనతోపాటు పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న ఏడుగురు ఎంఎల్ఎ అభ్యర్థులను గెలిపించాలని రుద్రరాజు కోరారు. సమావేశంలో ఎఐసిసి ఆంధ్రప్రదేశ్ పరిశీలకులు మనోజ్ చౌహన్, నిడదవోలు అభ్యర్థి పెద్దిరెడ్డి సుబ్బారావు, రాజమహేంద్రవరం అభ్యర్థి బోడా వెంకట్, జిల్లా మాజీ అధ్యక్షులు బేగ్, కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్నం మురళీకష్ణ, పిసిసి జనరల్ సెక్రటరీ ముళ్ల మాధవ్, చాగల్లు ప్రెసిడెంట్ బోనిగే రాంబాబు, తాళ్లపూడి ప్రెసిడెంట్ సాయన సుబ్బారావు, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు కొణిదెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రుద్రరాజు

అనారోగ్య బాధితులకు సాయం

ప్రజాశక్తి-గోపాలపురం

అనారోగ్యంతో బాధ పడుతున్న ఇద్దరికి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు గురువారం ఆర్థిక సాయం అందించారు. దొండపూడిలో 10వ తరగతి విద్యార్థిని గంటాడ శివాని సుగర్ వ్యాధి వల్ల బాడీ ఇన్ఫెక్షన్ అయ్యి బాధ పడుతుండడంతో హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు రూ.15,000 ఆర్థిక సహాయం చేశారు. సాగిపాడు గ్రామానికి చెందిన సిర్రా శిరీష థైరాయిడ్ సమస్యతో ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో ఆమెకు రూ.15,000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో నున్నా అనంత మణి కుమార్, మారాజు రాజేష్, వెల్లంకి జయశివసూర్యం, మల్లిపూడి శ్రీనివాస్, షేక్ హుస్సేన్, ముప్పిడి దివ్య పాల్గొన్నారు.

వేలివెన్నులో నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వేలివెన్ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేలివెన్నులో శుక్రవారం మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు క్లబ్ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని పెద్ద కాలువ వద్ద, అయ్యప్ప స్వామి మండపంలో నిర్వహించే ఈ క్యాంపులో మధుమేహం, దంతాలకు సంబంధించిన డాక్టర్లు సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. వేలివెన్ను, పరిసర గ్రామాల ప్రజలు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దీక్ష విరమించిన లారీ డ్రైవర్లు

ప్రజాశక్తి-తాళ్లపూడి

తమ జీతాలు ఇతర అలవెన్సు పెంచాలని కోరుతూ మండలంలోని ప్రక్కిలంక గ్రామంలో దీక్షలు చేపట్టిన లారీ డ్రైవర్లు తమ దీక్షలు విరమించారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిరిపురపు మదనమోహన్ రెడ్డి డ్రైవర్ల సంఘంతో మాట్లాడి వారి సమస్యలను పరిశీలించి డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇవ్వడంతో డ్రైవర్లు దీక్షల నిర్మించాలని డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షులు కొడమంచిలి నాగరాజు తెలిపారు. ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మదనమోహన్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు డి రవి, జి రమణ, కే రవి, కే ఆనందబాబు తదితరులు ఉన్నారు.

బేటీ బచావో.. బేటీ పడావోపై అవగాహన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కోరుకొండ మండలం మధురపూడి జెడ్‌పి పాఠశాలలో గురువారం బేటీ బచావో... బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ ఐసిఆర్.అనంత ప్రదీప్ మాట్లాడుతూ ప్రత్యేకంగా బాలలకు వారి జీవన విధానాన్ని పెంపొందించుకోడానికి బాలల హక్కులైన జీవించే హక్కు రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కు లేదా భాగస్వామ్యపు హక్కు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. బాలలపై శారీరక, మానసిక, లైంగిక నిర్లక్ష్య పూరితమైన వేధింపులు, పోక్సో చట్టం-2012 గురించి, బాలల అక్రమ రవాణా గురించి వివరించారు. బాల్యవివాహాల వల్ల ఎదురయ్యే సమస్యలు, బాల్యవివాహ నిషేధ చట్టం-2006 గురించి వివరించారు. అమ్మాయికి 18 ఏళ్ళు, అబ్బాయికి 21 ఏళ్లు నిండే వరకు వివాహం చెయ్యకూడదని తెలిపారు. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాన్ని ఎవరైనా సహకరించిన ప్రోత్సహించిన చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెచ్ఎం సిహెచ్.ఉషారాణి, అహ్మద్ షరీప్, కరుణశ్రీ, సిహెచ్ఒ.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

గోరంట్ల హ్యాట్రిక్ కొట్టేనా..?

- రూరల్ బరిలో మూడోసారి బుచ్చయ్య చౌదరి
- ఇప్పటికే ఆరుసార్లు గెలుపు
- పదోసారి పోటీకి సిద్ధం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

టిడిపి ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి రూరల్ బరిలో మూడో సారి తలపడటంతో టిడిపి కార్యకర్తలు, అభిమానులతో పాటు ప్రజల్లోనూ చర్చనీయాంశంగా మారింది. జిల్లాలోని సీనియర్ నేతలలో ఒకరైన బుచ్చయ్య చౌదరి ఇప్పటికే తొమ్మిది సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయగా ఆరుసార్లు గెలుపొందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో కీలక పాత్ర పోషించారు. తాజాగా రాజమండ్రి రూరల్ బరిలో మరోసారి తలపడేందుకు సిద్ధం అయ్యారు. ఈ నియోజకవర్గం పొత్తులో భాగంగా జనసేనకు కేటాయిస్తారని, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ పోటీ చేస్తారనే ప్రచారం జోరుగా సాగింది. 2019లోజరిగిన ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన బుచ్చయ్య చౌదరికి, జనసేన అభ్యర్థిగా కందుల దుర్గేష్ గట్టి పోటీ ఇచ్చారు. ఆర్థిక, సామాజిక వర్గ బలాబలాల నేపథ్యంలో ఎవరికి ఇచ్చినా గెలుపు కష్టమేమి కాదనే నమ్మకమే ఈ పోటీకి కారణమని తెలుస్తోంది. అయితే అనూహ్య పరిణామాల మధ్య ఈ సీటును టిడిపి కేటాయించడంతో ఉత్కంఠతకు తెరపడింది. ఈ నేపథ్యంలో గోరంట్లకు జనసేన నుంచి ఏ మేరకు సహాయ సహకారాలు అందుతాయనే ప్రశ్న కార్యకర్తలను, అభిమానులను వెంటాడుతోంది. జనసేన శ్రేణులలో ఒక వ్యతిరేక భావన ఏర్పడమే ఈ దుస్థితికి కారణమని తెలుస్తోంది. రాజమండ్రి రూరల్ స్థానం ఆశించిన భంగపడిన కందుల దుర్గేష్ సైతం గోరంట్ల బుచ్చయ్య చౌదరికి మద్దతు తెలుపుతూ తాజాగా ప్రచార కార్యక్రమాలు చేపట్టడం ఆశాజనక పరిస్థితులు కన్పిస్తున్నాయి. అయితే ఇరువురి జోడి ఓటర్లను ఏ మాత్రం ప్రభావితం చేస్తుందో వేచి చూడాల్సిందే. మరోవైపు వైసిపి నుంచి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రత్యర్థిగా తలపడుతున్నారు. గతంలో రామచంద్రపురం బరిలో గెలుపొందిన చెల్లుబోయిన అధినేత వైఎస్.జగన్ ఆదేశాలతో రూరల్ బరిలో తలపడుతున్నారు. ఇప్పటికే అధికార యంత్రాంగాన్ని ప్రభావితం చేసి క్షేత్రస్థాయిలో ప్రచారం ముమ్మరం చేశారనే విమర్శలు ఉన్నాయి. అదే పార్టీలో రూరల్ స్థానం ఆశించి భంగపడిన చందన నాగేశ్వర్‌ను సైతం బుజ్జగించి ప్రచారంలోకి దింపారు. దీంతో రూరల్ బరి ఈసారి పోటా పోటీగా ఉంటుందనే చర్చ జరుగుతోంది. జిల్లా రాజకీయాలలో గోరంట్ల బుచ్చయ్య చౌదరికి ప్రత్యేక స్థానం ఉంది. రాజమహేంద్రవరం సిటీ నుంచి రాజకీయ ప్రస్తావనను ప్రారంభించారు. 1983, 1985 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు గెలుపొందారు. 1989లో ఓటమి చెంది మళ్లీ 1994, 1999 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు గెలుపొందారు. 2004, 2009ఎన్నికల్లో ఓటమి చెందారు. 2014లో రాజమహేంద్రవరం సిటీ నియోజక వర్గాన్ని తెలుగుదేశం బిజెపి పార్టీల పొత్తులో బిజెపికి కేటాయించారు. దీంతో గోరంట్ల రాజకీయ జీవితానికి ఫుల్‌స్టాప్ పడుతుందని అందరూ భావించారు. కాని తనకున్న రాజకీయ పలుకుబడితో రాజమహేంద్రవరం రూరల్ నియోజవర్గ టిడిపి టికెట్ సాధించి గెలుపొందారు. 2019 వైఎస్ఆర్ పార్టీ సునామీలో కూడా అదే నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. తాజాగా 2024లోనూ జనసేనతో పొత్తు ఈ నియోజక వర్గంపై తీవ్ర ప్రభావం చూపించింది. అయితే అధినేత చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి ఎన్నికలలో పదోసారి బరిలో తలపడనున్నారు. వైసిపి నుంచి బలమైన ప్రత్యర్థి కావటంతో తాజా మైలురాయిని ఏ విధంగా గోరంట్ల అధిగమిస్తారనే చర్చ జరుగుతోంది.

కార్టూ'నిజం'



సాధించిన విజయాలు ఉమ్మడి కృషి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

నూతన జిల్లా ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్నామని, జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకొని వెళ్లడంలో అధికారులు, సిబ్బంది తోడ్పాటు అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో మూడో ఏడాదిలో అడుగు పెట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, రెండేళ్లుగా తనతో పాటు కలిసి పని చేసిన అధికారులూ సిబ్బంది తోడ్పాటు, సమన్వయం సాధించడం ద్వారా జిల్లాకు మంచి గుర్తింపు తీసుకుని వచ్చామన్నారు. సమన్వయం చేసుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించడం సాధ్యం అవుతుందన్నారు. అందులో అందరి సహకారం, పాత్ర కీలకం అని పేర్కొన్నారు. కొత్తగా జిల్లా ఏర్పడినప్పుడు మౌలిక సదుపాయాలు, మానవ వనరుల తదితర సమస్యలు ఉన్నా, దశల వారీగా వాటిని అధిగమిస్తూ చక్కటి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో కూడా సమన్వయం సాధించడం అత్యంత కీలకం అన్నారు. పారదర్శకంగా, జవాబుదారీతనం కలిగి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఇదే విధమైన స్ఫూర్తితో పని చెయ్యాలని కలెక్టర్ మాధవీలత విజ్ఞప్తి చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, చక్కని మార్గదర్శకం ఉంటే జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళడం సాధ్యం అవుతుందని అనడానికి కలెక్టర్ మాధవీలత ఆధ్వర్యంలో సాధిస్తున్న పనితీరే నిదర్శనం అన్నారు. గత నాలుగు సీజన్లలో ధాన్యం కొనుగోలు చేసి, రైతులకి భరోసా కల్పించామని, రీ సర్వే, నేడు ఎన్నికల విధులు నిర్వహించే క్రమంలో చక్కటి మార్గదర్శకం అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ జి.నరసింహులు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ మాధవీలత

ఓటు ప్రాధాన్యతపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-నల్లజర్ల

దూబచర్ల గ్రామంలో స్థానిక శ్రీ సంఘమిత్ర విద్యాలయ ఆధ్వర్యంలో ఓటు హక్కు ఆవశ్యకతపై భారీ అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. నల్లజర్ల మండల తహసిల్దార్ పి. కష్ణారావు ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ దూబచర్ల బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడి సంఘమిత్ర విద్యార్థులు పాటల ద్వారా, నాటికల ద్వారా, మాటల ద్వారా ఓటు యొక్క ఆవశ్యకతను తెలియపరిచారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా మే 13వ తేదీన ఓటు హక్కును వినియోగించుకోవాలని మీ ఓటు ద్వారా దేశ భవిష్యత్తుకు మంచి పునాదులు వేయాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో పిఎస్ నరేష్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి రెండు ఓట్లు వేసే అవకాశం లభించింది అన్నారు. అసెంబ్లీ లోక్సభ రెండు ఒకేసారి వేసే అవకాశం వచ్చిందన్నారు.

జిఒ 117ను పునఃసమీక్షించాలి

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-అమలాపురం

గడిచిన రెండు సంవత్సరాలుగా విద్యారంగంలో సంస్కరణలలో భాగంగా ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 117 వల్ల ప్రభుత్వం విద్యారంగ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా మారిందని, దీని పునససమీక్షించాలని అవసరమైతే రద్దు చేయాల్సిన అవసరం ఉందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం గురువారం అమలాపురం టీచర్స్ రూమ్ లో జరిగింది .ఈ సందర్భంగా ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిఒ 117 ని ప్రవేశపెట్టినపుడు ఇది విద్యారంగానికి తీవ్రమైన హాని చేకూరుస్తుందన్నారు. దీని రద్దు చేయాలని, ప్రవేశపెట్టడానికి తీవ్ర స్థాయిలో తీవ్ర స్థాయిలో యుటిఎఫ్ ఆనాడు వ్యతిరేకించినా, మా పాలసీ అనే పేరుతో ప్రభుత్వం దీనిని గత సంవత్సర కాలం నుంచి అమలు చేస్తూ ఉందని విమర్శించారు. జిఒ 117 ని ప్రవేశపెట్టే సందర్భంలో ఒక పాఠశాల మూతవేయం ఒక ఉపాధ్యాయ పోస్టూ రద్దు చేయడం అని చెప్పారు. కానీ ఆచరణలో పాఠశాలలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ తగ్గుదల, ఉపాధ్యాయ పోస్టు రద్దు అవుతున్నట్లు కనిపిస్తోందన్నారు. వేలాది పోస్టులు క్రమబద్దీకరణ పేరుతో కనుమరుగవుతున్నాయి. ఈ వాస్తవాన్ని ప్రభుత్వం గమనించాలని చెప్పారు. 14వేల పైచిలుకు ప్రాథమిక పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడుతో మాత్రమే నడుస్తున్నాయని, ఇక్కడ చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య వచ్చే అవకాశం ఉందా అధికారులు చెప్పాలని ప్రశ్నించారు. 97 లోపున్న ప్రాథమికోన్నత పాఠశాలలను డి గ్రేడ్ చేసి ప్రాథమిక పాఠశాల గా మార్చడం వల్ల అక్కడి నుంచి తరలించబడిన 6, 7, 8 తరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందుతుందా ఎవరు పర్యవేక్షణ చేస్తున్నారు చెప్పాలని అడిగారు . 137 లోపు ఎన్రోల్మెంట్ ఉన్న ఉన్నత పాఠశాలలో డి గ్రేట్ చేశారు. ఏ ప్రమోషన్ ఇవ్వాల్సి వచ్చినా ఎస్జీటీ పోస్టులను రద్దు చేయడం సర్వసాధారణమైపోయిందన్నారు. ఎన్ని సెకండరీ ఉపాధ్యాయుల పోస్ట్ లు రద్దు చేశారో వెల్లడి చేయాలని కోరారు. ప్రాథమిక విద్య వ్యవస్థ అభివద్ధి చెందకుండా ప్రభుత్వ విద్య మనుగడ సాధించదని తెలిపారు. 4600 ప్రాథమిక పాఠశాలలో 3, 4,5 తరగతులను తరలించారన్నారు. ఇలా విలీనమైనటువంటి ప్రాథమిక పాఠశాలలో పిల్లలు ఎన్రోల్మెంటు తగ్గిపోయిందన్నారు. 2019 లెక్కలతో పోలిస్తే ఇప్పుడు పిల్లలు ప్రభుత్వ రంగ పాఠశాలలో చదివే పిల్లలను సుమారు తగ్గినట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. మరి అద్భుతంగా జిఒ నెంబర్ 117 ఉంటే ఈ విద్యార్థులకు నాణ్యమైన విద్య,, పాఠశాలలు కుదింపు ఉపాధ్యాయుల రేషనలైజేషన్ జరిగి ఉండకూడదన్నారు. వీటన్నిటిమీద పూర్తిస్థాయి సమీక్షజరగాలని యుటిఎఫ్ కోరుతోందన్నారు. రాబోయే విద్యా సంవత్సరానికి ఎలాంటి విద్యా విధానం ఉండాలో విద్యార్థులు ఉపాధ్యాయులు నిష్పత్తి శాస్త్రీయంగా ఎలా ఉండాలో ఒక స్పష్టమైన విధివిధానాల రూపొందించుకునే దానికోసం జిఒ నెంబర్ 117 పై పూర్తిస్థాయిలో పున:సమీక్ష చేసే దానికోసం ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని గతంలో విద్యాశాఖ అధికారులను కోరామని చెప్పారు. వెంటనే సమావేశం నిర్వహించాలని యుటిఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబాసు మాట్లాడుతూ పాత పెన్షన్ ని అమలు చేయాలని, 2003 డిఎస్‌సి ద్వారా సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులందరికి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో జిల్లా అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి.సుబ్బారావు, అసోసియేట్ అధ్యక్షులు పి.సురేంద్ర కుమార్, ట్రెజరర్, సిహెచ్ కేశవరావు, జిల్లా కార్యదర్శులు జివి.రమణ, టి.దుర్గాప్రసాద్, వై.మురళీమోహన్, వైవిఎస్ఎన్ బాలాజీ, ఎన్.విశ్వ నాథ్, రాయుడు శ్రీని వాస్, ఎం.ప్రదీప్ కుమార్ పెన్నాడ శ్రీనివాస్, బి.చంద్రకళ, కుడి పుడి శ్రీనివాస్, వి. .రత్నం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు, పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

నేరాలు ఘోరాలు

మద్యం స్వాధీనం ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-కాట్రేనికోన

మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఇబి అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి వివరాలను వెల్లడించారు. కాట్రేనికోన మండలం కందికుప్ప ప్రభుత్వం మద్యం షాప్ నుంచి కందికుప్ప కు చెందిన పినపోతు ధర్మారావు, దొంతికుర్రుకు చెందిన కొమ్మాబత్తుల బాబాసాహెబ్ అంబేద్కర్ 323 మద్యం సీసాలను పల్లం తరలిస్తుండగా బుధవారం రాత్రి ఆకస్మికంగా దాడి చేసి పట్టుకున్నామని ముమ్మిడివరం ఎస్ఇబి సిఐ డి.రామారావు తెలిపారు. అయితే ఆ మద్యం సీసాలను కందికుప్ప ప్రభుత్వ మద్యం షాపులో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న పల్లంకుర్రు కు చెందిన నాతి కవిరాజు ఇచ్చినట్లు నిందితులు తెలిపారు. వారి ముగ్గురిపై కేసు నమోదు చేసి మద్యం సీసాలు స్వాధీనం సీజ్ చేసి నిందితులను కోర్టుకు తరలించినట్లు సిఐ రామారావు తెలిపారు. ప్రభుత్వ మద్యం షాపులో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న కవిరాజు పై చర్యలకు ఎక్సైజ్ డిపో మేనేజర్కు నివేదించినట్లు సిఐ తెలిపారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

అదనపు కట్నం కోసం భర్త అత్త ఆడపడుచు, మరిది వేధింపులకు గురి చేస్తున్నారని వివాహిత మహిళ గురువారం ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. నికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అయినాపురం పరమటి వారి పేటకు చెందిన సుజాతకు 2014లో పల్లంకుర్రుకు చెందిన మోకాళ్ళ నాగేశ్వరరావు తో వివాహం జరిగింది. వివాహ సమయంలో పుట్టింటి వారు రూ. రెండు లక్షల కట్నంతో పాటు రూ.లక్ష ఇతర లాంఛనాలు కింద ఇచ్చారని సుజాత తెలిపింది. కొంతకాలం తమ కాపురం సజావుగానే సాగిందని, ఇటీవల అదనపు కట్నం కోసం భర్త నాగేశ్వరరావు, అత్త సత్యవతి, మరిది భాస్కరరావు, ఆడపడుచు నెల్లి మల్లేశ్వరి లు వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

యువతి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదుచేశారు. దీనికి సంబంధించి గురువారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగర పంచాయతీ పరిధిలో స్థానిక కొండాలమ్మ చింత ప్రాంతానికి చెందిన రాయుడు విష్ణు తన 18 ఏళ్ల ఈ నెల 2వ తేదీన రాత్రి వాష్ రూమ్‌కి వెళ్లి కనిపించలేదన్నారు. యువతి అదృశ్యంపై ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు స్టేషన్ ఎస్‌హెచ్ఒ జి.భైరవ స్వామి కేసు నమోదు చేశారు.

రూ.2.48 లక్షల నగదు సీజ్

ప్రజాశక్తి-సామర్లకోట

సామర్లకోట- పెద్దాపురం ఎడిబి రోడ్డులో రాక్ సిరామిక్ పరిశ్రమ సమీపంలో గురువారం రాత్రి ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు జరిపిన వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ. 2.48 లక్షలు నగదును సీజ్ చేశారు. తనిఖీల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంలో స్థానిక ట్రయినీ డిఎస్‌పి యశ్వంత్, మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు పాల్గొన్నారు. పెద్దాపురం వైపు నుంచి కాకినాడ వైపు వెళ్తున్న వాహనాల్లో ఎటువంటి బిల్లులు, ఆధారాలు లేకపోవడంతో సుమారు రూ.2 లక్షల 48 వేల నగదు పట్టుకుని సీజ్ చేశారు. ఈ నగదును ట్రజరీలో భద్రపరచ నున్నట్టు కమిషనర్ రామారావు చెప్పారు.

మహిళ మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఒంటరిగా ఉంటున్న మహిళ ఇంట్లో మృతి చెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఆత్రేయపురం గ్రామం, శివారు చిన్న పేట కు చెందిన పంపన గంగ (60) కొన్నాళ్లుగా కీళ్ల వాతంతో బాధపడుతూ ఇంటి వద్దనే ఒంటరిగా ఉంటోంది. తన ఇద్దరు కుమారులకు వివాహాల అవడంతో ఉద్యోగ నిమిత్తం వేరే గ్రామాల్లో స్థిరపడ్డారు. భర్త చిన్న పేటలో సమీపంలో వేరేగా ఉంటున్నాడు ఈనెల 3న ఇంటి పక్కన ఉన్న పట్టా శశి, గంగ కుమారుడికి ఫోన్ చేసింది. మీ అమ్మ బయటికి రావట్లేదు అంటూ తలుపులు వేసి ఉన్నాయంటూ ఫోన్‌లో తెలిపింది. చిన్న కుమారుడు ఏమి జరిగిందో అని చూడమని శశికి చెప్పగా తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్ళి చూసేసరికి తలకు గాయాలతో గంగ విగత జీవిగా పడిఉంది. ఈ విషయం చిన్న కుమారుడు చెప్పగా విజయవాడ నుంచి ఇంటికి వచ్చారు. ఈ ఘటనపై గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తెలిపారు

12న శిరోముండనం కేసులో తుది తీర్పు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్రంలో సంచలనం సష్టించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం శిరో ముండనం కేసు విశాఖలోని ప్రత్యేక కోర్టులో విచారణ పూర్తయిందని బాధితులు తెలిపారు. దీనిపై తుది తీర్పును ఏప్రిల్ 12న వెలువరిస్తామని ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి తెలియజేసినట్లు బాధితులు గురువారం 'ప్రజాశక్తి'కి వివరించారు. 1996 డిసెంబరు 29న జరిగిన శిరోముండనం కేసులో విచారణ ఈ ఏడాది 2024 ఏప్రిల్ 3న పూర్తయింది. ఏప్రిల్ 12న తీర్పు వెలువరిస్తామని విశాఖ ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తెలిపారు. రామచంద్రపురం మాజీ ఎంఎల్‌ఎ, ప్రస్తుత ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఈ కేసులో ప్రధాన నిందితుడు కాగా, మరో 8 మంది నిందితులు ఉన్నారు. ప్రధాన సాక్షి కోటి రాజు (58) ఇటీవల మృతిచెందారు. ఆయన అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రధాన బాధితుడు కోటి చినరాజుకు ఆయన సోదరుడు. బాధితులు ఐదుగురిలో ఇద్దరు మరణించారు. గత ఏడాది బాధితుడు పువ్వల వెంకటరమణ మతిచెందారు. 15 మంది సాక్షుల్లో ఇద్దరు చనిపోయారు. శిరోముండనం కేసు నమోదై ఇప్పటికీ 28 సంవత్సరాలు కావడంతో దళితులు న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు. నిందితులు పలు వివాదాలతో ఈ కేసును ఇప్పటివరకు వాయిదాలు వేస్తూ వచ్చారు. దీనితో ఈ నెల 12న వెలువడే తీర్పుపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

యానాం వార్తలు

చెక్ పోస్ట్‌ను పరిశీలిస్తున్న పోలీస్ అబ్జర్వర్ అమర్దీప్ సింగ్ రాయ్

చెక్ పోస్టులను పరిశీలన

ప్రజాశక్తి-యానాం

పుదుచ్చేరి పార్లమెంట్ నియోజకవర్గానికి ఈనెల 19 న జరుగనున్న ఎన్నికలకు సంబంధించి యానాం సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను పోలీసు అబ్జర్వర్ ఐపిఎస్ అధికారి అమర్ దీప్ సింగ్ రాయ్ పరిశీలించారు. ఆయన గురువారం యానాం విచ్చేశారు. అనంతరం యానాం అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.మునిస్వామితో కలిసి ఏర్పాటు చేసిన ఆయా చెక్ పోస్టులను పరిశీలించారు. సంబంధిత వివరాలను రిటర్నింగ్ అధికారి అబ్జర్వర్‌కు వివరించారు. ఆయన వెంట యానాం ఎస్‌పి రాజశేఖరన్, ఎస్ఐ.శేరు నూకరాజు తదితరులు ఉన్నారు.

8 న ఐటిఐలో జాబ్ మేళా

ప్రజాశక్తి-యానాం

స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో ఈనెల 8న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఇన్ చార్జి ప్రిన్సిపల్ సిహెచ్.కష్ణ సుధాకర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాబ్ మేళాలో 5వ తరగతి నుంచి ఐటిఐ ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ప్లంబింగ్, ఫైర్‌మెన్, డ్రాఫ్ట్ మెన్ సివిల్, అలాగే ఇంటర్ పాస్ అలాగే ఫెయిల్ అయిన ఆసక్తి గల అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చు అని తెలిపారు. తమిళనాడు కాంచీపురంలో ట్యూబ్రో కంపెనీ స్కిల్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్ లో 2 నుంచి 3 నెలల పాటు పలు ట్రేడ్ లలో శిక్షణ ఇచ్చి ఆయా ఎల్ ఎన్ టీ లో ఉపాధి కల్పిస్తారన్నారు. ఎంపికైన వారికి శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించనున్నట్టు తెలిపారు.

వెంకన్నకు వెండి వస్తువుల బహూకరణ

ప్రజాశక్తి-పెరవలి

అన్నవరప్పాడు గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివారికి సామూహిక మాస కల్యాణోత్సవం నిర్వహించారు. స్వామి వారికి పిట్టల వేమవరానికి చెందిన దాత - నాగిరెడ్డి మురళీకృష్ణ, ధనలక్ష్మి దంపతులు సుమారు రూ.2 లక్షల విలువ గల వెండి చెంకు చక్రం, జల్లెడలను బహూకరించినట్లు దేవస్థానం ఇఒ రాధాకృష్ణ తెలిపారు

బహూకరించిన వెండి వస్తువులు

నూతన వంగడాలను సాగు చేసుకోవాలి

ప్రజాశక్తి-నల్లజర్ల

రైతులు కాలాన్ని గుణంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం రూపొందించిన వరి, అపరాలు, చిరుధాన్యాలు, నువ్వుల, వంటి పంటల్లో నూతన వంగడాలను సాగు చేసుకుని మేలైన దిగుబడులు పొందాలని రాజమహేంద్రవరం ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, చల్లా వెంకట నరసింహారావు. అన్నారు. ఈ సందర్భంగా నల్లజర్ల, దేవరపల్లి మండలాల్లో రైతుల పొలంలో రబీ పంటను గమనించి పలు సూచనలు చేశారు. దాళ్వాలోఎం టి యు 1121, సార్వాలో స్వర్ణ పిఎల్, 1100 ఎంటియు, 1293 వంటి రకాలు వేసుకోవాలన్నారు. ఈ ప్రాంతాల్లో చౌడు భూములు ఉన్నాయన్నారు. దాల్వా అనంతరం జీలుగా వంటి పచ్చిరొట్ట ఎరువులు వేసుకోవాలన్నారు. డాక్టర్ పి. అమ్మాజీ మాట్లాడుతూదాళ్వా అనంతరం భూమిలో మట్టి, బోరు బావి నీటిని. పరీక్ష చేయించి తదనుగుణంగా చౌడు భూ మిలో ఎరువులు వేసి కలియదున్ని నాణ్యమైన దిగుబడులు పొందాలన్నారు. డాక్టర్ హైమ జ్యోతి మాట్లాడుతూ అభ్యుదయ రైతులైన నిమ్మలపూడి ప్రసాద్ వల్లూరు సత్యనారాయణ పొలాల్లో సాంకేతిక పరిజ్ఞానం శాస్త్రవేత్తలు ఆధ్వర్యంలో పరీక్ష చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

పలుచోట్ల పింఛన్ల పంపిణీ

పలుచోట్ల పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువార కూడా కొనసాగింది. అధికారులు పింఛన్ల లబ్ధిదారులకు అందజేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

సామర్లకోట సామర్లకోట పట్టణ పరిధిలో 6521 పింఛన్లకు సంబంధించి దాదాపు 90శాతం పింఛన్ల పంపిణీ పూర్తిచేసినట్లు మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు వెల్లడించారు. **తాళ్లరేవు:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలో గురువారం సాయంత్రానికి 82 శాతం పింఛన్ల పంపిణీ జరిగినట్లు ఎంపిడిఒ కె.ప్రభాకర్ రావు తెలిపారు. **కడియం** కడియం మండలంలో బుధవారం సాయంత్రం నుంచి గురువారం సాయంత్రం 7:30 గంటల వరకు 83.07 శాతం పింఛన్ పంపిణీ పూర్తయిందని కడియం ఎంపిడిఒ రాజ్ మనోజ్ తెలిపారు. మండలంలోని 27 సచివాలయాలకు సంబంధించి గురువారం సాయంత్రం 7:30 గంటల వరకు సచివాలయం సిబ్బంది ద్వారా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించామన్నారు. మిగిలిన పెన్షన్లు నేడు యథావిధిగా ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అందించి, నడపలేని వద్దులకు, వికలాంగులకు వారి ఇంటి వద్ద పింఛన్లు అందజేస్తామన్నారు. **ఉండ్రాజవరం:** మండలంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సుమారు 80 శాతం పూర్తయినట్లు ఎంపిడిఒ కె. నరేంద్ర రెడ్డి గురువారం తెలిపారు. వికలాంగులు, తీవ్ర అనారోగ్యం పాలైన వారు, వీల్ ఛైర్ కు పరిమితమైన, సైనిక్ వెల్ఫేర్ పెన్షనర్లకు సిబ్బంది వారి ఇళ్ల వద్దకు వెళ్లి, పెన్షన్ పంపిణీ చేస్తామన్నారు.

మాజీ సర్పంచ్ గంగరాజు మృతి

ప్రజాశక్తి-పెరవలి

మండలం కొత్తపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏలూరు గంగరాజు గురువారం మృతి చెందారు. ఈయన 1995-2001 సంవత్సరంలో సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ పోతురాజు సాయిబాబా, పలువురు నాయకులు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పలుచోట్ల ఎన్నికల ప్రచారాలు

జిల్లాలో పలుచోట్ల గురువారం వివిధ పార్టీల నాయకుల ఎన్నికల ప్రచారాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ రూరల్ పి. వెంకటాపురం గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కి మద్దతుగా కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు తదితరులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి హయంలో జరిగిన అభివద్ధి మాత్రం కనిపిస్తున్నదని వైసిపి మాత్రం మాటలతో మాయ చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలోనూ నియోజకవర్గంలోనూ వైసిపి నాయకుల నియంత పోకడలతో ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. **పెద్దాపురం** మండలం దివిలి గ్రామంలో వైసిపి నియోజకవర్గ అభ్యర్థి దవులూరు దొరబాబు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైసిపి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిర్యాల రాజా తదితరులు పాల్గొన్నారు.

ఇమామ్, మౌజన్‌లకు అందని గౌరవ వేతనాలు

ప్రజాశక్తి-మండపేట

తమకు నాలుగు నెలలుగా గౌరవ వేతనాలు ఇవ్వడం లేదని మండపేట నాలుగు మసీదుకు చెందిన ముస్లిం పెద్దలు ఆరోపించారు. వారు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇమామ్, మౌజనులకు జగన్ సర్కార్ 4నెలలుగా గౌరవ వేతనం చెల్లించకపోవడం తో వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. రంజాన్ మాసం కూడా కావడం తో పండుగ నెలలో ఖర్చులు పెరగడం తో ఇమామ్ ల మౌజన్లు ఆర్థికం గా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరో 4 రోజుల్లో రంజాన్ రానుందని, ఇదేనా మైనార్టీల సంక్షేమం పై జగన్ సర్కారుకు ఉన్న ప్రేమ అంటూ ముస్లిం పెద్దలు విమర్శిస్తున్నారు. సమావేశం లో ముస్లిం నాయకులు అబ్దుల్ రజాక్ , సల్మన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సాధారణ ఎన్నికలుకు సంబంధించి పలు అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు రాజమహేంద్రవరం రూరల్ నియోజక వర్గ ఆర్ఒ, జెసి తేజ్ భరత్ గురువారం తెలియ చేశారు. సెక్టార్ అధికారులు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు.

12,13 తేదీల్లో పిఒ, ఎపిఒలకు..

కాకినాడ ఎన్నికల విధులపై ఈ నెల 12,13 తేదీలలో ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు.

NOTICE
In the Court of the 3rd Addl. District Judge, Kakinada
I.A. 58/2024
Guardian O.P. 29/2023

Between:
Chilla Parushuramu Reddy ...*Petitioner*
AND
Nil ...*Respondents*

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, మా క్లయింటు కాకినాడ కాపురస్తులు శ్రీ చిల్ల అప్పారావు @ అప్పలరెడ్డి గారి కుమారుడు శ్రీ చిల్ల పరశురాము రెడ్డి కాకినాడ 3వ జిల్లా కోర్టులో గార్డియన్ O.P. 29/2023 అను నెంబరు గల పిటీషన్‌ను దాఖలు చేసి, తన అన్న గారైన (లేటు) చిల్ల వాసు మరియు వదిన గారైన (లేటు) శ్రీమతి చిల్ల వెంకట రమణమ్మ గార్ల మైనర్ కుమారులైన 1) చిల్ల శశాంక్ రెడ్డి (వయస్సు 12 సం॥రములు), 2) చిల్ల కుషల్ రెడ్డి (వయస్సు 10 సం॥రములు) వార్లకు గార్డియన్‌గా తనను నియమింపమని కోరుతూ పై పిటీషన్‌ను దాఖలు చేసియున్నారు. ఈ విషయమై ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములున్ననూ వారు స్వయముగా గాని, వారి వకీలు ద్వారా గాని **ది. 18-04-2024 ఉదయం 10 గంటలకు** పై కోర్టు వారి ముందు హాజరు అయి అభ్యంతరములు తెలియచేసుకొన గలరు. లేనిచో అభ్యంతరములు లేనివిగా పరిగణించి, కోర్టు వారు తదుపరి నిర్ణయము తీసుకొనుదురు. కోర్టు వారి ఆదేశానుసారము ఈ నోటీసు జారీ చేయడమైనది.

యస్.కె.మొహిద్దీన్
యస్.ఏజాజుద్దీన్
కాకినాడ అడ్వకేట్స్, కాకినాడ
ది.04-04-24 సెల్:9440109900

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
HMOP 49/2021, I.A. No. 1167/2023
I.A. No. 1168/2023

చిక్కాల వాణి వందన -పిటీషనరు
AND
చిక్కాల కృష్ణ ప్రదీప్ -రెస్పాండెంటు

పై నెంబరు దావా గ్రంధములో మీపై అనగా చిక్కాల కృష్ణ ప్రదీప్, తండ్రి: భాస్కరరావు, డోర్ నెం. 66-8-9, నియర్ పాండురంగస్వామి టెంపుల్ స్ట్రీట్, సారద హోమేజ్ వోల్డ్ ఏజ్ హోమ్, నరసన నగర్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా, ఫోన్: 9849843077 అనువారుపై ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనకుండా తప్పించుకొని తిరుగుచున్నారు. గనుక కోర్టు వారు నోటీసు అమలు నిమిత్తం ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 16-04-2024వ తేదీన ఉదయం 10.30 నిమిషములకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపనలు తెలియజేయ వలసిందిగా తెలియజేయడమైనది. లేని యెడల దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 16-4-2024

గంగిరెడ్ల సాయికృష్ణ ప్రసాద్
తాడేపల్లిగూడెం సెల్: 9848377977
తేది:02-04-2024 **ముత్తా రామారావు**
సెల్: 9441171612, తాడేపల్లిగూడెం

నోటీసు (కోర్టు సమ్మను)
మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 28/2023

Between:
రెడ్డి రామారావు -వాది
AND
కంబాల వీర వెంకటలక్ష్మి, W/o. రామకృష్ణ, వయస్సు 37 సం॥లు, డో.నెం. 105-5-78, రాజవోలు రోడ్డు, బొమ్మూరు, రాజమండ్రి JCJC. -ప్రతివాది

పై దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు సమ్మన్లు పంపించినను తప్పించుకుంటున్నందున కోర్టు వారి ఆదేశముపై తెలియచేయునది ఏమనగా, పై దావా ప్రతివాది హాజరు నిమిత్తము **ది. 23-4-2024వ తేదీకి వాయిదా వేసినారు. పై తేదీన 10.30 ని॥లకు** ప్రతివాది కోర్టు వారి ఎదుట హాజరు అయి తన సంజాయిషీ చెప్పుకొనవలెను. లేనిచో పరోక్ష తీర్మానము కాబడునని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

(By Order of the Court)
S.V.V.S.MURTHY
ఆలమూరు Advocate, Alamuru
ది.31-3-2024 Cell: 9490353522

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు
I.A. No. 41 of 2022 in
I.A. No. 98 of 2021
in **O.S. 134 of 2021**

Between:
పరకాల శ్రీరామ్ -పిటీషనర్
AND
ఉప్పులూరి సీతాపతిరావు -రెస్పాండెంట్

To:
R-2: ఉప్పులూరి సత్య సూర్య సుబ్రహ్మణ్యేశ్వరి, W/o. లేటు సీతాపతిరావు, వయస్సు 57 సం॥లు, హిందువు, గృహిణి, డో.నెం. 8-91, మల్లయ్యపేట, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

R-3: ఉప్పులూరి చంద్రశేఖర్, S/o. లేటు సీతాపతిరావు, వయస్సు 28 సం॥లు, -do-, -do-.

పై నంబరు పిటిషన్ నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున **ది. 18-04-2024వ తేదీన వాయిదా అయి వున్నది.** ఆరోజున మీరు స్వయంగా గాని, మీ న్యాయవాదితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

పెద్దాపురం **M.K.మొహియుద్దీన్**
ది.03-4-2024 అడ్వకేట్, పెద్దాపురం

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు
I.A. No. 42 of 2022 in
O.S. 134 of 2021

Between:
పరకాల శ్రీరామ్ -పిటీషనర్
AND
ఉప్పులూరి సీతాపతిరావు -రెస్పాండెంట్

To:
R-2: ఉప్పులూరి సత్య సూర్య సుబ్రహ్మణ్యేశ్వరి, W/o. లేటు సీతాపతిరావు, వయస్సు 57 సం॥లు, హిందువు, గృహిణి, డో.నెం. 8-91, మల్లయ్యపేట, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

R-3: ఉప్పులూరి చంద్రశేఖర్, S/o. లేటు సీతాపతిరావు, వయస్సు 28 సం॥లు, -do-, -do-.

పై నంబరు పిటిషన్ నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున **ది. 18-04-2024వ తేదీన వాయిదా అయి వున్నది.** ఆరోజున మీరు స్వయంగా గాని, మీ న్యాయవాదితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

పెద్దాపురం **M.K.మొహియుద్దీన్**
ది.03-4-2024 అడ్వకేట్, పెద్దాపురం

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు
I.A. No. 43 of 2022 in
O.S. 134 of 2021

Between:
పరకాల శ్రీరామ్ -పిటీషనర్
AND
ఉప్పులూరి సీతాపతిరావు -రెస్పాండెంట్

To:
R-2: ఉప్పులూరి సత్య సూర్య సుబ్రహ్మణ్యేశ్వరి, W/o. లేటు సీతాపతిరావు, వయస్సు 57 సం॥లు, హిందువు, గృహిణి, డో.నెం. 8-91, మల్లయ్యపేట, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

R-3: ఉప్పులూరి చంద్రశేఖర్, S/o. లేటు సీతాపతిరావు, వయస్సు 28 సం॥లు, -do-, -do-.

పై నంబరు పిటిషన్ నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున **ది. 18-04-2024వ తేదీన వాయిదా అయి వున్నది.** ఆరోజున మీరు స్వయంగా గాని, మీ న్యాయవాదితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

పెద్దాపురం **M.K.మొహియుద్దీన్**
ది.03-4-2024 అడ్వకేట్, పెద్దాపురం

In the Court of the Deputy Registrar of Chits / Arbitrator at Kakinada
AACF No. 351 of 2021
Present: Smt. P.Rama Lakshmi Patnaik

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Foremerly known as Margadarsi Chit Fund Ltd) Amalapuram Branch, Represented by its Foreman/ Branch Manager. ...*Disputant*
AND
S.S.Chakravarthy and Others

1. Saladi Srinivasa Chakravarthy, S/o. S.Tata Rao (late), Hindu, 39 years, Coconut & Real Estate, R/o. D.No. 1-22, Nallamilli, Janupalli Post, Amalapuram Mandal, Dr. B.R.A.Konaseema District.

4. Nittala Ratna Manikyala Rao, S/o. N.Srinivasa Guptha, Hindu, 31 years, Prop: M/s. Medinova Medicals, 51-2-3/15, Nakkavanipalem, Seethammadhara, Visakhapatnam, R/o. D.No. 2-7, Near Veereswara Swamy Temple, Muramalla, I.Polavaram Mandal, Dr. B.R.A. Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 2,08,809/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. 1వ మరియు 4వ అపోనెంట్స్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 16-04-2024వ తేదీకి వాయిదా అయివున్నది. కావున పై నెంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు అనగా **ది. 16-04-2024వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

By Order of
Kakinada **Deputy Registrar of Chits**
Date: 24-03-2024 KAKINADA

పత్రికా ప్రకటన (శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
In the Court of the Hon'ble Addl. Judicial 1st Class Magistrate Judge Cum Prl. Junior Civil Judge, Ramachandrapuram
I.A. 21/2022 in O.S. 214/2015

Between:
Kada Srinivasu ...*Petitioner/ Plaintiff*
AND
1) Kajuluri Venkata Sankara Narayana Reddy (died)
2) Kajuluri Venkata Ramana
3) Kajuluri Siddhartha Subba Reddy
4) Kajuluri Lova Prasad Reddy
...*Respondents/ Proposed Parties/ Defendants*

4th Respondent/ Proposed Party:
Kajuluri Lova Prasad Reddy, S/o. late Venkata Sankara Narayana Reddy, age 40 years, Occ: Business, Reddila Ramalayam Veedhi, R/o. Pallipalem, Kajuluru Mandal, E.G.Dt., Kakinada DMC.

పై నెంబర్ గ్రంధంలో పై కాజులూరి వెంకట శంకర నారాయణరెడ్డి చనిపోగా అతని యొక్క ముఖ్య వారసులుగా చేరిపంచామని పై వాది/ పిటీషనరు Under Order 22 Rules 4 of Civil Procedure Code.

పై నెంబర్ గ్రంధంలో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై I.A. 21/2022 ను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందు పై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు అమలు జరుపుటకు దివి. 11-04-2024 తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుట **దివి. 11-04-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ తరపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేనియెడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చేయగలరు.

V.GOPALA RAO, Cell: 9849146692
B.V.V.S.KAMESWARA RAO
Advocates, Ratnampeta
రామచంద్రాపురం Ramachandrapuram
ది.04-04-2024 Cell: 9391473714

పత్రికా ప్రకటన (శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
In the Court of the Hon'ble Addl. Judicial 1st Class Magistrate Judge Cum Prl. Junior Civil Judge, Ramachandrapuram
I.A. 23/2022 in O.S. 88/2019

Between:
Kada Srinivasu ...*Petitioner/ Plaintiff*
AND
1) Kajuluri Venkata Sankara Narayana Reddy (died) ...*Defendant*
2) Kajuluri Venkata Ramana
3) Kajuluri Siddhartha Subba Reddy
4) Kajuluri Lova Prasad Reddy
...*Respondents/ Proposed Parties/ Defendants*

4th Respondent/ Proposed Party:
Kajuluri Lova Prasad Reddy, S/o. late Venkata Sankara Narayana Reddy, age 40 years, Occ: Business, Reddila Ramalayam Veedhi, R/o. Pallipalem, Kajuluru Mandal, E.G.Dt., Kakinada DMC.

పై నెంబర్ గ్రంధంలో పై కాజులూరి వెంకట శంకర నారాయణరెడ్డి చనిపోగా అతని యొక్క ముఖ్య వారసులుగా చేరిపంచామని పై వాది/ పిటీషనరు Under Section 5 of Limitation Act.

పై నెంబర్ గ్రంధంలో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై I.A. 23/2022 ను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందు పై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు అమలు జరుపుటకు దివి. 11-04-2024 తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుట **దివి. 11-04-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ తరపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేనియెడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చేయగలరు.

V.GOPALA RAO, Cell: 9849146692
B.V.V.S.KAMESWARA RAO
Advocates, Ratnampeta
రామచంద్రాపురం Ramachandrapuram
ది.04-04-2024 Cell: 9391473714

పత్రికా ప్రకటన (శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
In the Court of the Hon'ble Addl. Judicial 1st Class Magistrate Judge Cum Prl. Junior Civil Judge, Ramachandrapuram
I.A. 22/2022 in O.S. 88/2019

Between:
Kada Srinivasu ...*Petitioner/ Plaintiff*
AND
1) Kajuluri Venkata Sankara Narayana Reddy (died) ...*Defendant*
2) Kajuluri Venkata Ramana
3) Kajuluri Siddhartha Subba Reddy
4) Kajuluri Lova Prasad Reddy
...*Respondents/ Proposed Parties/ Defendants*

4th Respondent/ Proposed Party:
Kajuluri Lova Prasad Reddy, S/o. late Venkata Sankara Narayana Reddy, age 40 years, Occ: Business, Reddila Ramalayam Veedhi, R/o. Pallipalem, Kajuluru Mandal, E.G.Dt., Kakinada DMC.

పై నెంబర్ గ్రంధంలో పై కాజులూరి వెంకట శంకర నారాయణరెడ్డి చనిపోగా అతని యొక్క ముఖ్య వారసులుగా చేరిపంచామని పై వాది/ పిటీషనరు Under Order 22 Rules 9 of Civil Procedure Code.

పై నెంబర్ గ్రంధంలో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై I.A. 22/2022 ను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందు పై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు అమలు జరుపుటకు దివి. 11-04-2024 తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుట **దివి. 11-04-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ తరపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేనియెడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చేయగలరు.

V.GOPALA RAO, Cell: 9849146692
B.V.V.S.KAMESWARA RAO
Advocates, Ratnampeta
రామచంద్రాపురం Ramachandrapuram
ది.04-04-2024 Cell: 9391473714